01ATP21_01ATP21.qxd 21-04-2026 PM 10:56 Page 1






అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

బుధవారం 22 ఏప్రిల్ 2026 పేజీలు : 04


# సీఎం చంద్రబాబు పుట్టినరోజు కళ్యాణదుర్గంలో ఓ రికార్డు

- 7439 యూనిట్ల రక్తదానం
- ఫలించిన ఎమ్మెల్యే సురేంద్రబాబు ప్రయత్నాలు



రక్తదానం చేస్తున్న దృశ్యం (ఫైల్ ఫోటో),



ఎమ్మెల్యే అమిలినేని

**అనంతపురం, ఏప్రిల్ 21, (ప్రభాతవార్త బ్యూరో)**

అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం నియోజకవర్గంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పుట్టినరోజు సందర్భంగా ఎమ్మెల్యే సురేంద్రబాబు ఓ రికార్డు సృష్టించారు. పుట్టినరోజు వేడుకల్లో భాగంగా కేకులు కట్ చేయడం, అన్నదానం చేయడం, పండ్లు పంపిణీ చేయడం లాంటి పలు కార్యక్రమాలను తెలుగు తమ్ముళ్లు నిర్వహిస్తే ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబ నేతృత్వంలో కళ్యాణదుర్గం నియోజకవర్గం లో సోమవారం నిర్వహించిన మెగా రక్తదాన శిబిరానికి అపూర్వ స్పందన లభించింది. ఎస్ఆర్సి ట్రస్ట్, ఎన్టీఆర్ ట్రస్ట్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్ట్ , కళ్యాణదుర్గం ప్రభుత్వ ఆసుపత్రి సంయుక్తంగా నిర్వహించిన రక్తదాన శిబిరం అత్యంత క్రమశిక్షణతో సాగింది. ఉదయం 6 గంటలకు ఎమ్మెల్యే సురేంద్రబాబు తోపాటు ఎస్ఆర్సి ఇన్ఫ్రా ప్రతినిధులు యశ్వంత్, రాజగోపాల్, వెంకటేశులు తదితరులు రక్తదానం చేసి శిబిరాన్ని ప్రారంభించడంతో పెద్ద ఎత్తున పార్టీ క్యాడర్లో స్పందన చోటుచేసుకుంది. పార్టీ శ్రేణులు, కూటమి నాయకులు, ఉద్యోగులు , అభిమానులు స్వచ్ఛందంగా తరలివచ్చి రక్తదానం చేశారు. ఈ శిబిరంలో అక్షరాలా 7,439 యూనిట్ల రక్తాన్ని సేకరించి ఒక అద్భుతమైన మైలురాయిని అధిగమించారు. 15,000 ప్రాణాలకు భరోసా సాధారణంగా సేకరించిన ఒక్కో యూనిట్ రక్తం ముగ్గురి ప్రాణాలను కాపాడగలదు అని, ఆ లెక్కన చూస్తే, ఈ ఒక్క రోజు సేకరించిన రక్తం ద్వారా దాదాపు 15,000 మందికి పైగాబాధితులకు ప్రాణభిక్ష లభించనుంది అని వైద్యులు చెబుతున్నారు. సీఎం చంద్రబాబు పుట్టినరోజు సందర్భంగా నిర్వహించిన ఈ రక్తదాన శిబిరం ద్వారా సేకరించిన రక్తం ప్రసవ సమయంలో ఉన్న తల్లులకు, ప్రమాదాల బారిన పడిన బాధితులకు, అత్యవసర శస్త్రచికిత్సలు అవసరమైన రోగులకు, ఈ రక్తనిధి ఎంతో ఉపయోగపడ నుంది అని వైద్యులు చెబుతున్నారు. "సేవయే పరమావధి" అనే నినాదంతో అమిలినేని సురేంద్ర బాబు చేపట్టిన ఈ కార్యక్రమం పట్ల సర్వత్రా ప్రశంసలు వ్యక్తమవుతున్నాయి. కేకులు కోయడం, పాలాభిషేకాలు చేయడం కంటే ఇలాంటి సేవా కార్యక్రమాల ద్వారా తమ నాయకుడిపై ఉన్న ప్రేమాభిమానాలను చాటుకోవడం నిజమైన పుట్టినరోజు కానుక అని పలువురు కొనియాడారు. ఈ భారీ సేకరణతో జిల్లాలోని ఆసుపత్రులలో రక్త నిల్వల కొరత తీరడమే కాకుండా, ఎంతో మంది నిరుపేద రోగులకు కొండంత అండ లభించనుంది.

# తోడేళ్లలా ఇసుకను తోడేస్తే.. రైతుల గతేంటి

- ఇసుక రవాణాతో ఫిల్టర్ బోర్ల లో నీళ్లు ఆవిరి... మరి రైతుల గతి ఏంటి.
- బోర్డర్ దాటుతున్న రామన్న పల్లి ఇసుక...
- అక్రమ రవాణాకు బరితెగించిన మంత్రి అనుచరులు.
- గోరంట్ల తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నాకు దిగిన... సిపిఐ జిల్లా కార్యదర్శి వేమయ్య.
- తెలుగు తమ్ముళ్లపై మండిపడ్డ కమ్యూనిస్టులకు అండగా... టిడిపి బూదిలి సింగిల్ విండో అధ్యక్షులు శంకర్ రెడ్డి.
- తాసిల్దార్ కు వినతి పత్రం అందజేసిన కమ్యూనిస్టులు.



తాసిల్దార్ కార్యాలయం ముందు బైఠాయించిన దృశ్యం.

**గోరంట్ల ఏప్రిల్ 21 ప్రభాత వార్త.**

గోరంట్ల మండల పరిధిలోని చిత్రావత నిధులు రోజు రోజుకి ఇసుక అక్రమ రవాణా జరుగుతోందని తద్వారా చిత్రావతి నది పరివాహక ప్రాంత రైతుల ఫిల్టర్ బోర్లు పూర్తిగా ఎండిపోయి వ్యవసాయానికి చుక్క నీరు లేకుండా పోతుందని తీవ్ర స్థాయిలో మండిపడుతూ సిపిఐ పార్టీ నాయకులు పట్టణంలోని తాసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నాకు దిగారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమాలకు సిపిఐ జిల్లా కార్యదర్శి వేమయ్య ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ నిరసన కార్యక్రమాల్లో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు బూదిలి సింగిల్ విండో అధ్యక్షులు రామన్నపల్లి శంకర్ రెడ్డి కమ్యూనిస్టు పార్టీ నాయకులకు మద్దతు తెలుపుతూ ధర్నాలో పాల్గొనడం మండల వ్యాప్తంగా ఒక్కసారిగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి వేమయ్య మాట్లాడుతూ మండల పరిధిలోని రామన్నపల్లి సమీపంలోని చిత్రవతి నది లో టీడీపీ నాయకులు బరి తెగించి ఇసుక మాఫియా చేస్తున్నారని జిల్లా సి పి ఎం కార్యదర్శి వేమయ్య ఆరోపించారు. రామన్నపల్లి, పాపిరెడ్డిపల్లి గ్రామాలకు చెందిన దాదాపు 200 మంది రైతులు చిత్రావతి నదిలోని ఫిల్టర్ బోర్డులను నమ్ముకుని పంటలు సాగు చేసుకుంటున్నారని అయితే ఇటీవల కాలంలో ఆ ప్రాంతంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు, మంత్రి సవితమ్మ అనుచరులు ధనాజనే లక్ష్యంగా తీసుకో మాఫియాకు తెర లేపారని ఆరోపించారు. ప్రధానంగా ఈ ప్రాంతం నుంచి అక్రమంగా కర్ణాటక ప్రాంతానికి రవాణా చేస్తున్నారని ఇప్పటికైనా అధికారులు అరికట్టకపోతే దశలవారీగా రైతుల పక్షాన ఆందోళనలకు పిలుపునిస్తామని వేమయ్య హెచ్చరించారు. అనంతరం తెలుగుదేశం పార్టీ నేత సింగిల్ విండో అధ్యక్షులు శంకర రెడ్డి మాట్లాడుతూ రామన్నపల్లి ప్రాంతం నుంచి ఇసుక అక్రమ రవాణా జరుగుతున్నది నిజమైన ని ఇటు పోలీసులు గాని అటు ప్రజా ప్రతినిధులు గాని ఎన్నిసార్లు చెప్పినా ప్రయోజనం లేకుండా పోతుందని ఆయన అన్నారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తాసిల్దార్ మధు నాయక్ కు అందజేశారు. ఈ సంఘటనపై తాసిల్దార్ స్పందిస్తూ ఇసుక అక్రమ రవాణా జరుగుతున్న ప్రాంతంలో నేటి నుంచే మా సిబ్బందిని కాపలాగా పెడతామని అక్రమ రవాణా దారులపై చర్యలు తీసు కుంటామని తాసిల్దార్ హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి వేమయ్య సమక్షంలో పట్టణంలోని చౌడేశ్వరి కాలనీకి చెందిన వెంకటేష్, మల్లికార్జున, నాగమల్లప్ప తదితరులు సిపిఐ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో కిష్ట, నాగరాజు, ఆంజనేయులు, సంజీవప్ప, మంజునాథ్, మల్లికార్జున, నరసింహమూర్తి, నరేష్, చాంద్ బాషా తదితరులు పాల్గొన్నారు.



తాసిల్దార్ కు వినతిపత్రం అందజేస్తున్న జిల్లా కన్వీనర్



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కన్వీనర్ వేమయ్య

# మాడు పగులుతోంది..!



- ❖ భానుడి ప్రతాపంతో విలవిల
- ❖ చల్లని పానీయాలపై మొగ్గు
- ❖ ఎండకు బోసిపోయిన నగరం



తాటి ముంజలు కొనేందుకు ఎగబడుతున్న జనం

**అనంతపురం క్రైమ్ ఏప్రిల్ 21 ప్రభాతవార్త**

భానుడి భగ భగతో జనం విలవిలలాడుతున్నారు. ఉదయం నుండే ఎండలు మండిపోవడంతో జనం బయట తిరగడానికి సాహసించలేకపోతున్నారు. ఎండ దెబ్బకు జనం వీళ్ళకే పరిమితమైపోయారు. ఏసీ లు, కూలర్ల, ఫంకాల వినియోగం రెట్టింపయింది. దీంతో పట్టపగలే నిత్యం రద్దీగా ఉండే ప్రాంతాలు నిర్మానుష్య మవుతున్నాయి. నగరంలోని ప్రధాన కూడళ్ళు జనం లేక బోసిపోతున్నాయి. చిన్నారులు, వృద్ధులు, మహిళల అవస్థలు చెప్పలేనివి.. లేనినో ప్రభావంతో అనంతపురం జిల్లాలో ఉష్ణోగ్రతలు భారీగా పెరిగిపోయినట్లు రేకులకుంట విభాగం శాస్త్రవేత్త నారాయణస్వామి తెలిపారు. ఈనెల మూడో వారం నుండి మే నెల దాకా పగటి ఉష్ణోగ్రత 44 నుండి 45 డిగ్రీల వరకు చేరుతుందని అంచనా వేశారు. భరించరాని ఉక్కపోతతో సేద తీర్చేందుకు ప్రజలు చల్లని శీతల పానీయాల షాపుల వద్దకు పరుగులు పెడుతున్నారు. అలాగే కర్బూజా, దోసకాయలు, లస్సీ, పండ్ల రసాలను సేవించి కాస్త ఉపశమనం పొందుతున్నారు. సమ్మర్ స్పెషల్ తాటి ముంజలును కొనేందుకు పోటీలు పెడుతున్నారు. ఎండ వేడిమి నుండి రక్షించుకునేందుకు టోపీలు, కర్చీఫ్, రుమాలు వినియోగంపై దృష్టి సారిస్తున్నారు.



ముందు లస్సీ తాగబ్బా..



టోపీలకు భలే గిరాకీ



ఎండ ఎక్కువైంది స్పీడ్ పెంచు..





అబ్బా ఎండ.. వేగంగా నడు...



మనకు గొడుగే ఆధారం

**సన్‌స్ట్రోక్ లక్షణాలు:** అధిక జ్వరం (శరీర ఉష్ణోగ్రత 40 సీ వరకు పెరగడం) తీవ్రమైన తలనొప్పి, తల తిరగడం, బలహీనత, వాంతులు లేదా వికారంగా అనిపించడం, చర్మం ఎర్రగా, పొడిగా మారడం (చెమటలు తగ్గిపోవచ్చు), గుండె వేగంగా కొట్టుకోవడం, శ్వాస వేగం పెరగడం లాంటివి ఉంటాయి. ప్రమాద సూచనలు: స్పృహ కోల్పోవడం లేదా మూర్ఛ రావడం, గందరగోళం, మాట్లాడటంలో తేడాలు, కండరాల కంపనలు లేదా పట్టు, రక్తపోటు పడిపోవడం, మూత్రం తగ్గిపోవడం లేదా గాఢ రంగులో రావడం, శరీర ఉష్ణోగ్రత తగ్గకపోవడం ఈ లక్షణాలు కనిపిస్తే వెంటనే చల్లని ప్రదేశానికి తీసుకెళ్లి, అత్యవసర వైద్య సహాయం పొందాలన్నారు.

## వేసవిలో ఆరోగ్య సూత్రాలు పాటించాలి

**డా. సీ. శ్రీహర్ష, ఎంబిబిఎస్, ఎంఎస్, అసిస్టెంట్ ప్రొఫెసర్, ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి**



అనంతపురంలో ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్న సమయంలో బయటకు వెళ్లడం తగ్గించాలి. మధ్యాహ్నం 11 గంటల నుండి 4 గంటల వరకు సూర్యకిరణాలు తీవ్రంగా ఉంటాయి. ఈ సమయంలో జాగ్రత్తగా ఉండాలి. బయటకు వెళ్లేటప్పుడు టోపీ, గుడ్డ లేదా అంబ్రెల్లా ఉపయోగించాలి. ఎక్కువగా నీరు, ద్రవాలు తీసుకోవడం ద్వారా శరీరాన్ని హైడ్రేట్‌గా ఉంచాలి. తేలికపాటి, పలుచని లేత రంగు దుస్తులు ధరించడం మంచిది. ఎక్కువసేపు ఎండలో పనిచేయాల్సి వస్తే మధ్య మధ్యలో విశ్రాంతి తీసుకోవాలి. చిన్నపిల్లలు వృద్ధులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలి. తలనొప్పి, వాంతులు, తల తిరగడం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే చల్లని ప్రదేశానికి వెళ్లాలి. శరీర ఉష్ణోగ్రత పెరిగినప్పుడు వెంటనే నీటితో చల్లబరచాలి మరియు అవసరమైతే వైద్యుడిని సంప్రదించాలి. సన్‌స్ట్రోక్‌ను నివారించడం కోసం ఆరోగ్యకరమైన అలవాట్లు పాటించడం చాలా అవసరం.

**ఎండ తీవ్రత నేపథ్యంలో కార్మికుల పనివేళలు మార్పు చేయండి**

**రేపే ఏపి ఈ సెట్ పరీక్ష**

4>>

# ఆర్ఎంపీ క్లీనిక్‌ను అకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

- నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్న ఆర్ఎంపీ క్లీనిక్ సీజ్

**ఓబుళదేవరచెరువు, ఏప్రిల్ 21, ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని అంబేద్కర్ సర్కిల్‌లో నిర్వహిస్తున్న ఆర్ఎంపీ క్లీనిక్‌ను జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆర్ఎంపీ రోగులకు నిబంధనలకు విరుద్ధంగా ఇంజక్షన్లు, స్టెరాయిడ్లు ఇస్తూ కలెక్టర్‌కు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబట్టాడు. దీంతో కలెక్టర్ శ్యాంప్రసాద్ ఆదేశాల మేరకు తహశీల్దార్ శ్రీనివాసరెడ్డి, వైద్యాధికారి కమల్‌రోహిత్, స్టేషన్ హౌస్ ఆఫీసర్‌లతో కూడిన బృందం ఆర్ఎంపీ క్లీనిక్‌ను తనిఖీ చేసి సీజ్ చేశారు. అనంతరం స్థానిక సాక్షుల సమక్షంలో పంచనామా నిర్వహించి కేసు నమోదు చేశారు. నిబంధనలకు విరుద్ధంగా ఆర్ఎంపీలు వైద్యం చేయడం నేరమన్నారు. ప్రజల ప్రాణాలతో చెలగాటమాడి నిబంధనలు అతిక్రమించి స్టెరాయుడ్లు, ఇంజక్షన్లు, ఇతర మందలను రోగులకు ఇస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ శ్యాంప్రసాద్ హెచ్చరించారు.



ఆర్ఎంపీ క్లీనిక్‌ను తనిఖీ చేస్తున్న కలెక్టర్

# రైతుల గడ్డివాములకు నిప్పు పెట్టిన దుండగుడు

న- దుండగున్నీ తమకు అప్పగించాలని అడిగిన రైతులు - సోషల్ మీడియాలో దుండగున్నీ చితకబాదిన ఎస్సై ఆంజనేయులు వీడియో - విచారణకు ఆదేశించిన జిల్లా ఎస్పీ జగదీష్

**అనంతపురం, ఏప్రిల్ 21, (ప్రభాతవార్త బ్యూరో)**

అనంతపురం జిల్లా తాడపత్రి నియోజకవర్గ పరిధిలోనిపెద్దవడుగూరు మండలం లో కొంతకాలంగా గడ్డివాములకు పాండురంగడు అను ఒక దుండగుడు నిప్పు పెడుతూ వచ్చాడు. ఈ సంఘటనలు రైతు కుటుంబాల్లో విషాదాన్ని నింపుతూ వచ్చాయి. కొద్ది రోజుల్లోనే దాదాపు 10 గడ్డి వాములకు ఆ దుండగుడు నిప్పు పెట్టినట్లు ఆరోపణలు ఉన్నాయి. నష్టపోయిన బాదితులు రైతులు పెద్దవడుగూరు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో విచారణ చేపట్టిన పోలీసులు సి.సీ కెమెరాలు డ్రోన్ సాయంతో నిందితున్ని గుర్తించి గురువారం పోలీసులు పట్టుకున్నారు. గట్టివాములు తగలబెట్టి ననిందితున్ని మాకు అప్పగించాలంటు పోలీస్టేషన్ కు బాదితులు రైతులు తరలి వచ్చారు. ఈ నేపథ్యంలో నిందితునికి మేమే కౌన్సిలింగ్ ఇస్తామని బాదితుల ఎదుటే నిందితుడిపై పెద్దవడు ఎస్సై ఆంజనేయులు లాఠీచార్జ్ చేశారు. యస్ ఐ ఆంజనేయులు లాఠీచార్జ్ చేసిన విడియో సోషియల్ మీడియాల్ వైరల్ కావడంతో యస్ ఐ పై విచారణకు జిల్లా యస్పీ జగదీష్ విచారణకు ఆదేశించారు.. దుండగునుపై ఎస్సై లాఠీచార్జి చేసిన సంఘటన సోషల్ మీడియా వైరల్ కావడంతో ఆ దుండగుడు దళితుడు కావడంతో దళితుడనే కారణం తోనే చిత్రహింసలు గురిచేసి లాఠీ ఛార్జ్ చేశారని పలు దళిత సంఘాలు ఆరోపిస్తున్నాయి.. మంగళవారం జిల్లా పర్యటనకు వచ్చిన రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ జవహర్ దృష్టికి ఎస్సీ సంఘాలు తీసుకుపోవడంతో ఆయన కూడా జిల్లా ఎస్పీ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలియ వచ్చింది.. దీంతో జిల్లా ఎస్పీ ఈ సంఘటనపై విచారణకు ఆదేశించడం పోలీసు వర్గాల్లో చర్చి అంశంగా మారింది.. ఆ దుండగుడు ఒక సైకో అని, అందువల్లే గడ్డివాములకు నిప్పు పెట్టాడని అభిప్రాయం ఉంది.. అదే సమయంలో దుండవునికి భయం పెట్టేందుకే ఆ ఎస్సై లాటిచార్జ్ చేశారని, దళితుడని కాదని అభిప్రాయం కూడా బలంగా ఉంది. ఏది ఏమైనా ఏమైనా పోలీస్ అధికారుల దర్యాప్తులో అసలు విషయం తేలనుంది. ఇది ఇలా ఉండగా ఈ సంఘటనపై టిడిపి నేత, తాడపత్రి మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి స్పందిస్తూ...దళితుడు అనే పదానికి అర్థం తెలియని వాళ్లు కూడా ఈరోజు మాట్లాడుతున్నారూ అన్నారు. ఎస్సై ఆంజనేయులు లేకపోతే పాండు రంగడు చేసిన పనికి రైతులు కొట్టి చంపేవారు అన్నారు. పోలీస్ స్టేషన్ లో పాండురంగడును పోలీసులు ఉంచితే అతనిపై దాడి చేయడానికి పోలీస్ స్టేషన్ రైతులు ముట్టడించారు. రైతులు ముట్టడించడంతో వాళ్లను శాంతింప చేయడానికి ఎస్సై ఆంజనేయులు లాఠీ ఛార్జ్ చేశాడు తప్ప మరొకటి లేదు అని చెప్పారు. నేను ఎస్సైని సపోర్ట్ చేసి మాట్లాడటం లేదు జరిగిన ఉదాంతాన్ని తెలుసుకొని మాట్లాడుతున్నారని జేసీ ప్రభాకర్ రెడ్డి వివరణ ఇచ్చారు.



దుండగున్ని చితకబాదుతున్న పోలీసులు

# ఎస్ఐ ఆంజనేయులుకు మద్దతుగా ధర్నా చేసిన మండల ప్రజలు, రైతులు, దళిత సంఘాలు

**పెద్దవడుగూరు, ఏప్రిల్ 21 ప్రభాతవార్త**

పెద్దవడుగూరు మండల కేంద్రంలో ఇటీవల గడ్డివాములు దగ్ధం చేసి రైతులకు తీవ్ర నష్టం కల్పించిన సుధాకర్‌ను ఎస్ఐ ఆంజనేయులు కొట్టిన సంఘటనను కొందరు వీడియో తీసి సామాజిక మాధ్యమాల్లో పోస్టు చేయడం వల్ల జిల్లా ఎస్పి జగదీష్ ఎస్ఐ ఆంజనేయులుపై శాఖపరమైన చర్యలు తీసుకోవడానికి ప్రయత్నిస్తుండడంతో విషయం తెలుసుకున్న మండల రైతులు, ప్రజలు, దళిత సంఘాల నాయకులు ఎస్ఐపై ఎటువంటి చర్యలు తీసుకోకూడదని రోడ్డుపై బైటాయించి నిరసన తెలుపుతూ ధర్నాకు దిగి ఎస్ఐకి మద్దతు తెలిపారు. ఈ నిరసనతో కొద్దిసేపు రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. పరిస్థితిని అదుపులోకి తేవడం కోసం పోలీసులు చర్యలు చేపట్టారు. ఇటీవల వరుసగా గడ్డివాముల దగ్ధం కేసులో అరెస్ట్ అయిన నిందితుడు సుధాకర్‌ను పోలీస్‌స్టేషన్‌కు తరలించే క్రమంలో విషయం తెలుసుకున్న రైతులు, ప్రజలు పెద్దఎత్తున పోలీస్‌స్టేషన్ వద్దకు వచ్చి సుధాకర్‌ను తమకు అప్పగించాలని నోరులేని పశువుల మేతను దగ్ధం చేసినందుకు వాడి అంతు చూస్తామని నినాదాలు చేశారు. సుధాకర్‌పై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ ఎంత నచ్చచెప్పినా వినే పరిస్థితుల్లో రైతులు లేకపోవడం వల్ల పోలీస్ సిబ్బంది వారిని చెల్లాచెదురు చేశారు. ఈ సందర్భంలో నిందితుడు సుధాకర్‌ను కొట్టడంతో పాటు దాడికి ప్రయత్నించిన ప్రజలను అదుపు చేసి అరెస్టు అయిన సుధాకర్‌ను కోర్టుకు హాజరు పరిచి రిమాండ్ పంపడమైంది. ఈ విషయాన్ని కొందరు దళితుడైన సుధాకర్‌ను తీవ్రంగా కొట్టిన ఎస్ఐపై చర్యలు తీసుకోవాలని సోషల్ మీడియాలో పోస్టులు చక్కర్లు కొట్టడంతో జిల్లా పర్యటనలో ఉన్న ఎస్సీ కమిషన్ చైర్మన్ జవహర్ శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని ఎస్పికి తెలపడంతో ఎస్పి జగదీష్ ఎస్ఐపై తగు చర్యలు తీసుకుంటామని ప్రకటించడంతో ప్రజలు, రైతులు నడిరోడ్డుపై ధర్నాకు దిగి ఎస్ఐకు మద్దతు తెలిపారు. ఎస్ఐ ఆంజనేయులు నిందితుడు సుధాకర్ ప్రాణాలు కాపాడారని దాడికి ప్రయత్నించిన రైతులు దాడి చేయకుండా అడ్డుకున్నారని ప్రజలు అభిప్రాయపడ్డారు.



రోడ్డుపై నిరసన తెలుపుతున్న గ్రామస్తులు, రైతులు

02ATP21_02ATP21.qxd 21-04-2026 PM 10:49 Page 1



# కొండూరు ప్రత్యేక అధికారిగా లేపాక్షి తహశీల్దార్ బాధ్యతల స్వీకరణ



ప్రత్యేక అధికారిగా బాధ్యతలు చేపట్టిన తహశీల్దార్ సౌజన్యలక్ష్మి

**లేపాక్షి, ఏప్రిల్ 21 ప్రభాతవార్త**

మండలంలోని కొండూరు గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారిగా లేపాక్షి మండల తహశీల్దార్ సౌజన్యలక్ష్మి మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. జిల్లా కలెక్టర్ ఉత్తర్వుల మేరకు ఆమె అదనపు బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా తహశీల్దార్ సౌజనలక్ష్మి మాట్లాడుతూ కలెక్టర్ ఆదేశానుసారం పంచాయతీ పరిధిలో పాలనను మరింత మెరుగుపరుస్తామని, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ప్రభుత్వ పథకాలు అర్హులందరికీ అందేలా పర్యవేక్షిస్తామని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ సిబ్బంది మరియు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి కేజీబీవీ సిబ్బంది ఆర్థిక సహకారం



ఆర్థికసాయం అందచేస్తున్న దృశ్యం

**లేపాక్షి, ఏప్రిల్ 21 ప్రభాతవార్త**

లేపాక్షి మండల కేంద్రానికి సమీపంలోని కేజీబీవీలో ఆంగ్ల ఉపాధ్యాయురాలుగా విధులు నిర్వహించే సుభాంబీ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. ఆమెకు భర్త ముస్తఫా, కుమార్తె వున్నారు. ఈ విషయాన్ని గమనించిన కస్తూరిబా విద్యాలయ ప్రత్యేక అధికారి నీలిమ పాఠశాల సిబ్బంది కలసి 51 వేల రూపాయలను మంగళవారం మృతురాలి కుటుంబసభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సుభాంబీ విద్యాభివృద్ధికి విశేష కృషి చేసిందన్నారు. అకాల మరణం చెందిన సుభాంబీ కుటుంబాన్ని ఆదుకోవాలనే సంకల్పంతో తమ సిబ్బందితో కలిసి 51 వేల రూపాయలను ఆమె కుటుంబసభ్యులకు అందచేయడం జరిగిందన్నారు. ప్రధానంగా తమ వంతు సహకారం అందించామన్నారు. అవసరమైతే మరింత సహకారాన్ని అందజేస్తామని ఆమె పేర్కొన్నారు.

# ఉచిత క్షయ వ్యాధి నిర్ధారణ శిబిరం



వైద్యపరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

**లేపాక్షి, ఏప్రిల్ 21 ప్రభాతవార్త**

లేపాక్షి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం క్షయ వ్యాధి నిర్ధారణ శిబిరం నిర్వహించారు. జిల్లా ఎయిడ్స్ మరియు టీబీ కంట్రోల్ సెంటర్, హిందూపురం జిల్లా ఆసుపత్రి టీబీ సెంటర్ వారి సహకారంతో జరిగిన ఈ శిబిరంలో వైద్యాధికారులు డాక్టర్ వెంకటచిరంజీవి, డాక్టర్ రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో రోగులకు పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా 110 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. ముఖ్యంగా 60 ఏళ్ల పైబడిన వారు, పొగత్రాగే అలవాటు ఉన్నవారు మరియు గతంలో టీబీ బారిన పడి కోలుకున్న వారికి ప్రాధాన్యతనిచ్చారు. అనుమానిత లక్షణాలు ఉన్నవారికి అక్కడికక్కడే మొబైల్ ఎక్స్‌రే మిషన్ ద్వారా పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. శ్రీసత్యసాయి జిల్లా టీబీ నియంత్రణ విభాగం నుంచి డాక్టర్ ప్రణయ్ విచ్చేసి ఈ శిబిరాన్ని పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో టీబీ ల్యాబ్ సూపర్‌వైజర్ రవికుమార్‌రెడ్డి, ఎస్టీఎస్ పవన్‌కుమార్, డీపీఎస్ ఆంజనేయులు, పీపీఎం కోఆర్డినేటర్ నాగేంద్ర, ఆరోగ్య కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా సహస్ర ఛండిక మహాయాగం

**- పాల్గొన్న కళాశాల అధ్యక్షులు గోవిందప్ప**



ఛండీ యాగాన్ని నిర్వహిస్తున్న వేణుగోపాల్‌కు సన్మానం

**అగళి, ఏప్రిల్ 21 ప్రభాతవార్త**

బెంగుళూరులోని ఆనేకల్ ప్రాంతంలో సహస్రఛండిక మహాయాగం న్యూబిల్‌డిడబ్ల్యూఐఎన్ అధినేత వేణుగోపాల్, సౌభాగ్యవతి ఆధ్వర్యంలో 20వ తేది నుంచి 26వ తేది వరకు సహస్ర ఛండిక మహాయాగాన్ని నిర్వహిస్తున్నారు. మంగళవారం రోజు నిర్వహించిన ఈ యాగాన్ని అగళి మండలం నుంచి విశేష సంఖ్యలో భక్తులు హాజరయ్యారు. కుంకుమార్చన యాగంలో పాల్గొన్నారు. దాదాపు పది బస్సుల్లో కెజిఎ గుప్తా కళాశాల అధ్యక్షులు డాక్టర్ బి.గోవిందప్ప ఆధ్వర్యంలో ఈ సహస్ర ఛండిక మహాయాగానికి భక్తులను తరలించారు. ఈ యాగంతోపాటు హరికథ, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను రోజుకొక రీతిలో ఏర్పాటు చేశారు. విశ్వకళాయణం కోసం ఈ యాగాన్ని నిర్వహిస్తున్నారు. ఈ యాగంలో పాల్గొంటే భక్తులకు అంతా శుభాలు కలుగుతాయని, మంచి జరుగుతుందని భక్తుల విశ్వాసం. ఈ ప్రాతంతోపాటు ఈ యాగంలో పాల్గొనేవారికి మంచి జరుగుతుందని భక్తుల విశ్వాసం.

# సిసి రోడ్డుకు భూమి పూజ

**రామగిరి, ఏప్రిల్ 21 ప్రభాతవార్త**

మండలంలోని పేరూరు గ్రామంలో సిసి రోడ్డుకు మంగళవారం భూమి పూజ చేశారు. పేరూరులోని సచివాలయం నుంచి బడిగి బూసెప్ప ఇంటి వరకు గ్రామంలో మరొక చోట సిసి రోడ్డు వేయనున్నట్టు టిడిపి నాయకులు తెలిపారు. రూ.11.50 లోల ఎస్ఆర్ఈజీఎస్, పిఆర్ నిధులతో ఈ రోడ్లు వేయనున్నట్టు తెలిపారు. గ్రామంలో ఎక్కడ చూసినా ఖాళీలేకుండా సిసి రోడ్లు వేయడం జరుగుతుందని, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత సహకారంతో అభివృద్ది పనులు చురుగ్గా సాగుతున్నాయని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పేరూరు అప్పర్ పెన్నార్ సాగునీటి సంఘం చైర్మన్ లక్ష్మినారాయణరెడ్డి, రామాంజినేయులు, వడ్డి సుబ్బు, శ్రీనివాసులు, మాదన్న, దాదా పాల్గొన్నారు.



సిసి రోడ్డుకు భూమి పూజ చేస్తున్న టిడిపి నాయకులు

# ముద్దకుంటపల్లిలో పోషన్ పక్వాడ కార్యక్రమాలు

**-హాజరైన సిడిసిఓ డాక్టర్ శాంతలక్ష్మి, ఎంపిడిఓ కమలాబాయి**



ప్రజలకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

**గోరంట్ల, ఏప్రిల్ 21 ప్రభాతవార్త**

గోరంట్ల మండలంలోని ముద్దకుంటపల్లి గ్రామంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ నాగరాణి ఆధ్వర్యంలో పోషన్ పక్వాడ కార్యక్రమాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గోరంట్ల ఎంపిడిఓ కమలాబాయి, కొండాపురం పంచాయతీ నాయకులు వేణుగోపాల్, నరసింహులు, చంద్రశేఖర్, సికిందర్‌బేగ్, ఓబులేసు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ డాక్టర్ శాంతలక్ష్మి మాట్లాడుతూ అంగన్‌వాడీల కోసం సమాజ మద్దతు సమీకరణలో భాగంగా. ఫంకుడి పోర్టల్‌లో దాతలుగా నమోదు ఎలా రిజిస్టరు చేసుకోవాలో ప్రజలకు అవగాహన కల్పించారు. ఫంకుడి పోర్టల్ అనేది అంగన్‌వాడీలకు సమాజం నుంచి సహాయం అందించే ఒక డిజిటల్ ప్లాట్‌ఫారం అని ప్రజలకు వివరించారు. తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు, యువత పోర్టల్‌లో నమోదు చేసుకుంటే కేంద్రానికి అవసరమైన సహాయం అందించవచ్చన్నారు. సమాజం భాగస్వామ్యం ద్వారా పిల్లల అభివృద్ధి మెరుగుపడుతుందని, అంగన్‌వాడీ కేంద్రాలకు దాతలు బొమ్మలు, పుస్తకాలు, లెర్నింగ్ మెటీరియల్, ఫర్నిచర్, మౌలిక వసతులు (నీటి సౌకర్యం, టాయిలెట్, కూర్చునే సదుపాయాలు) డొనేట్ చేయవచ్చన్నారు. స్థానిక దాతలు, సంస్థలు సహకరించేలా అవగాహన కల్పించారు. చిన్న సహాయం కూడా పిల్లల అభ్యాసం, ఆరోగ్యంపై మంచి ప్రభావం చూపుతుందని వివరించారు. పుట్టినరోజు, వివాహ వార్షికోత్సవాలు, స్థానిక పండుగలను అంగన్‌వాడీ కేంద్రంలో జరుపుకునేలా తల్లిదండ్రులను ప్రోత్సహించారు. సమాజం భాగస్వామ్యం పెంచితే అంగన్‌వాడీ సేవలు మెరుగవుతాయన్నారు. పిల్లల అభివృద్ధి కూడా బాగా జరుగుతుందన్నారు. ఎంపిడిఓ కమలాబాయి మాట్లాడుతూ పిల్లలకు పోషక విలువలు కలిగిన ఆహారం ఇవ్వాలని, జంక్ ఫుడ్, ప్యాక్డ్ ఫుడ్ పెట్టరాదని తల్లులకు అవగాహన కల్పించారు. అంగన్‌వాడి కేంద్రంలో ఇచ్చే ఆహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పంచాయతీ నాయకులు మాట్లాడుతూ తమ పంచాయతీలో ఈ కార్యక్రమం నిర్వహించి తల్లిదండ్రులకు అవగాహన కల్పించినందుకు అధికారులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కుమార్, హరి, మంజునాథ్, అంగన్‌వాడి కార్యకర్తలు గీత, భారతి, హెల్త్ సూపర్‌వైజర్ మురళి, టీచర్ అశ్విని, ఎంఎస్‌కె గాయత్రి, అంగన్‌వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

**రోడ్డు కోసం ఎస్సీలు ఇళ్లు కోల్పోయారు...**

# ఇంటి స్థలాలు ఇచ్చి అదుకోండి

**-రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్‌ను కోరిన...మండల ఎస్సీ సెల్ కన్వీనర్ లక్ష్మీపతి**

**గోరంట్ల, ఏప్రిల్ 21 ప్రభాతవార్త**



రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్‌కు ఫిర్యాదు అందజేస్తున్న లక్ష్మీపతి

రోడ్డు కోసం ఇళ్లు కోల్పోయిన ఎస్సీలకు ఇంటి స్థలాలు ఇచ్చి అదుకోవాలని రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ జవహర్‌ను గోరంట్ల మండల ఎస్సీ సెల్ కన్వీనర్ బూదిలి లక్ష్మీపతి కోరారు. అనంతపురం కలెక్టరేట్ రెవెన్యూ భవన్‌లో మంగళవారం జరిగిన ప్రత్యేక గ్రీవెన్స్ కార్యక్రమంలో శ్రీసత్యసాయి జిల్లా గోరంట్ల మండలం బూదిలి గ్రామంలో కోడూరు - ముదిగుబ్బ నాలుగు లైన్ల రహదారి విస్తరణలో భాగంగా ఇళ్లు కోల్పోయిన వారికి ఇంటి స్థలాలు మంజూరు చేయాలని రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ జవహర్‌ను మండల ఎస్సీ సెల్ కన్వీనర్ బూదిలి లక్ష్మీపతి కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ ప్రజాస్వామ్య అధ్యక్షుడు కేన్ బాబు, మునీంద్ర, రమణ, హరిజన ఆదినారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాలు నిర్మూలిద్దాం



మాట్లాడుతున్న ఐసిడిఎస్ సూపర్‌వైజర్

**రామగిరి, ఏప్రిల్ 21 ప్రభాతవార్త**

బాల్య వివాహాలు పూర్తిగా నిర్మూలించడమే లక్ష్యంగా మనమందరం పని చేద్దామని ఐసిడిఎస్ సూపర్‌వైజర్ లతాకిరణ్ తెలిపారు. మంగళవారం ఆమె మండలంలోని గంతిమర్రి, కలికివాండ్లపల్లి గ్రామాలలో ఐసిడిఎస్ కార్యక్రమాలు, బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. మహిళలతో ఆమె సమావేశం నిర్వహించి బాల్య వివాహాలు చేయడం వల్ల కలిగే నష్టాల గురించి వివరించారు. అదే విధంగా అంగన్వాడీ కేంద్రాలలో అందించే పౌష్టికాహారం, హెల్త్, తదితర వాటి గురించి కూడా తెలియజేశారు. మహిళలే అన్నింటికీ మూలమన్నారు.

# పారిశుద్ధ్యపనులపై అధికారుల పర్యవేక్షణ



మురికి కాలువలు శుభ్రం చేస్తున్న దృశ్యం

**రామగిరి, ఏప్రిల్ 21 ప్రభాతవార్త**

మండలంలో జరుగుతున్న స్వచా ంద్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా పారిశుద్ధ్యపనులను అధికారులు మంగళవారం పర్యవేక్షించారు. రామగిరి, పేరూరు, నసనకోట తదితర గ్రామాలలో పారిశుద్ధ్య పనులను పర్యవేక్షించారు. రామగిరిలో మురికికాలువలు జెసిబిలతో మట్టి తీయించి శుభ్రం చేయించారు. చెత్త సేకరణ కార్యక్రమాన్ని పరిశీలించారు. చెత్త సంపద తయారీ కేంద్రాల వద్దకు వెళ్లి తడి, పొడి చెత్తలను వేరువేరుగా వేయించడం గ్రామాలలో చెత్త సేకరణ పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ గంగావతి, డిప్యూటీ ఎంపిడిఓలు ప్రవీణ్‌బాబు, సుబ్రహ్మణ్యం, పంచాయితీ కార్యదర్శులు రామోజీ, సత్యమ్మ పాల్గొన్నారు.

# నేడు రామగిరిలో రెవెన్యూ క్లీనిక్

**రామగిరి, ఏప్రిల్ 21 ప్రభాతవార్త**

మండల కేంద్రమైన రామగిరిలో రెవెన్యూ క్లీనిక్ ఏర్పాటు చేయడం జరిగిందని స్థానిక టిడిపి నాయకులు పరందామయాదవ్, సుధాకర్, ఆవులముత్యాలు తదితరులు తెలిపారు. విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ.. రామగిరిలోగల పంచాయితీరాజ్ గెస్ట్ హౌస్‌లో బుధవారం ఉదయం 9:00గంటలకు రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, సత్యసాయి జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్, జాయింట్ కలెక్టర్ శ్రీమౌర్య భరద్వాజ్ ఆధ్వర్యంలో ఈ రెవిన్యూ క్లీనిక్ జరుగుతుందన్నారు. రామగిరి, కనగానపల్లి, చెన్నేకొత్తపల్లి, మండలాలలోని రైతులు రెవెన్యూ సమస్యల పరిష్కారం కోసం రెవెన్యూ క్లీనిక్‌ను సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో కార్పోరేట్ స్థాయి విద్య

**- అదనపు గదుల ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్**



అదనపు గదులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్

**కదిరి, ఏప్రిల్ 21 ప్రభాతవార్త**

ప్రభుత్వ పాఠశాలల్లో కార్పోరేట్ విద్యను అందించడమే రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్ర బాబునాయుడు, విద్యాశాఖ మంత్రి నారాలోకేష్ లక్ష్యమని ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని బాలికల పాఠశాలలో రూ.10 లక్షల వ్యయంతో ఎమ్మార్సి రెవెన్యూయేషన్ భవనం, ఉర్దు స్కూల్‌లో రూ.45 లక్షల వ్యయంతో నిర్మించిన అదనపు తరగతి గదులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసించే పేద విద్యార్థులకు కార్పోరేట్ స్థాయిలో మౌలిక వసతులు కల్పించే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందన్నారు. వచ్చే ఏడాది ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతి విద్యార్థి చదివే విధంగా సిబ్బంది కృషి చేయాలన్నారు. ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు చెన్నకృష్ణ, ఓబుళరెడ్డి, రాష్ట్ర స్వచ్ఛాంధ్ర కమిషన్ సభ్యులు పర్వీన్‌భాను, పట్టణ అద్యక్షులు డైమండ్ ఇర్ఫాన్, కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# పారదర్శకత, సమాచారం, సేవల్లో వేగం పెంచేందుకే స్మార్ట్ ఫోన్లు ఇస్తున్నాం

**- మహిళా సంఘాల సభ్యులకు మెరుగైన సేవలందించాలన్న ఎమ్మెల్యే సునీత**



అందించిన స్మార్ట్ ఫోన్లను చూపుతున్న మహిళా సంఘాల సభ్యులు

**రాప్తాడు, ఏప్రిల్ 21 ప్రభాతవార్త**

స్వయం సహాయక సంఘాల సభ్యులకు అందించే సేవల్లో వేగం పెంచడం, కచ్చితమైన సమాచారం, పారదర్శకత కోసమే యానిమేటర్లకు స్మార్ట్ ఫోన్లు అందజేస్తున్నట్టు రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత తెలిపారు. రాప్తాడు నియోజకవర్గంలోని ఆత్మకూరు, అనంతపురం రూరల్, రాప్తాడు మండలాల యానిమేటర్లకు ప్రభుత్వం మంజూరు చేసిన సెల్ ఫోన్లను ఆమె పంపిణీ చేశారు. పంగల్ రోడ్డు సమీపంలోని టీటీడీసీలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సునీతతో పాటు మూడు మండలాల అధికారులు, యానిమేటర్లు పాల్గొన్నారు. మొత్తం 120మందికి ఈ సెల్ ఫోన్లు అందజేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతంలో పరిపాలన, ఇతర కార్యక్రమాలను ఆధునీకరించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. ఇందులో భాగంగా స్వయం సహాయక బృందాల కార్యకలాపాల సామర్థ్యాన్ని మెరుగుపరచడానికి.. ప్రభుత్వం యానిమేటర్లకు ఉచిత మొబైల్ ఫోన్‌లను పంపిణీ చేస్తోందన్నారు. వ్యవస్థను మరింత బలోపేతం చేయడంతో పాటు పారదర్శకత, నమ్మకాన్ని పెంచుతుందన్నారు. వీటిని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే సునీత సూచించారు.

# సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా మలేరియా అధికారి డా.చెన్నారెడ్డి

**కదిరి, ఏప్రిల్ 21 ప్రభాతవార్త**

సీజనల్ వ్యాధుల నియంత్రణలో ఆరోగ్య సహాయకులు సైనికుల్లా పని చేయాలని జిల్లా మలేరియా అధికారి డా.చెన్నారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం స్థానిక ఎన్జీఓ హోంలో కదిరి తూర్పు, పడమర మలేరియా సబ్ యూనిట్ పరిధిలోని ఆరోగ్య సహాయకుల సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లామలేరియా అధికారి మాట్లాడుతూ.. ప్రతి ఆరోగ్య సహాయకులు తమకు నిర్దేశించినటువంటి విధులలో 100శాతం ప్రగతి సాధించాలని,సీజనల్ వ్యాధుల ప్రభావం ప్రజలపై పడకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకుని ఇంటింటికీ తిరిగి లార్వా సర్వేలు నిర్వహించాలని ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ప్రతి ఒక్కరికీ డ్రైడే ఫ్రైడే ప్రాముఖ్యతను తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ మలేరియా అధికారి లక్ష్మినాయక్, సబ్ యూనిట్ అధికారులు రామాంజినేయులు, దేవ్లా నాయక్, ఎంపిహెచ్ఈఓలు గోపినాయక్, వెంకటేష్, మలేరియా సూపర్‌వైజర్ శశిధర్, మహబూబ్‌బాషా, ధనుంజయ్‌రెడ్డి, డివిజన్ పరిధిలోని ఆరోగ్య సహాయకులు పాల్గొన్నారు.

# జెఈఈ మెయిన్స్‌లో నారాయణ ఉత్తమ ఫలితాలు



ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులు

**అనంతపురం న్యూటౌన్, ఏప్రిల్ 21 ప్రభాతవార్త**

మంగళవారం ప్రకటించిన జేఈఈ మెయిన్ 2026 తుది ర్యాంకుల ఫలితాలలో అనంతపురం నారాయణ జూనియర్ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ర్యాంకులు సాధించినట్లు ప్రిన్సిపాల్ రవి శంకర్ రెడ్డి తెలిపారు. గత సంవత్సరం కన్నా కటాఫ్ పర్సంటైల్ పెరిగినప్పటికీ అదే పరంపరను కొనసాగించారు. ఓతూరి అబు సాజిద్ 99.517 జిల్లాలో ప్రథమ స్థానంలో నిలిచినట్లు తెలిపారు. డి.ఫయాజ్ అహమ్మద్ 99.34, ప్రతాప్ రెడ్డి 98.4, ఏ.మహర్ష 4718 ర్యాంకు, బి.శివదీప్ 5045 ర్యాంక్‌లతోపాటు పలువురు ఉత్తమ ర్యాంకులు సాధించినట్లు తెలిపారు. ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థినీ విద్యార్థులకు కళాశాల కోర్ డీన్ బికే బద్రీనాథ్, డీన్ శ్రీనివాసరెడ్డి, సుధాకర్ రెడ్డి, వెంకట నారాయణ, డీజీఎంలు వెంకట రామిరెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, ప్రిన్సిపాల్ రవి శంకర్ రెడ్డి, ఓబన్న గౌడ్, హిమబిందు, లక్ష్మన్న, శిఖామణి, శ్రీధర్ బాబు, శైలజ, ఏజీఎంలు కేశవరెడ్డి, రాజశేఖర్ రెడ్డి అభినందనలు తెలిపారు.

# గుర్తు తెలియని మృతి దేహం లభ్యం !

**రాప్తాడు, ఏప్రిల్ 21 ప్రభాతవార్త**

మండల పరిధిలోని మైనారిటి కాలని సాయి కృష్ణ వెంచర్ సమీపాన, రైల్వే ట్రాక్ కంప చెట్లల్లో గుర్తు తెలియని మగ వ్యక్తి మృతదేహాన్ని సోమవారం గుర్తించినట్లు సిఐ శ్రీహర్ష తెలిపారు. సదరు మృతుడి వయస్సు సుమారు 35 నుండి 45 సంవత్సరాల వరకు ఉంటుందన్నారు. మృతుడి ఎదపైన కుడి ప్రక్కన పుష్ప అను ట్యాటు, తేలు మార్కు ట్యాటు ఉందని మృతుడి శరీరంపైన నలుపు రంగు కట్ బనియన్ వుండి దాని పైన సన్ ఔట్స్ గన్స్ ఔట అని ఇంగ్లీష్‌లో అక్షరాలు ఉందన్నారు. మృతుని వివరాలు ఎవరికైనా తెలిస్తే రాప్తాడు పోలీస్‌స్టేషన్ సిఐ టీవీ శ్రీహర్షకి సెల్ నెంబర్ 9440796817 సమాచారం ఇవ్వాలని సూచించారు. కేసు నమోదు చేసినట్టు ఆయన తెలిపారు.



గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం

# హైకోర్టునే తప్పుదోవ పట్టించే కుట్ర

**-రెవెన్యూ అధికారుల పన్నాగాన్ని తిప్పికొట్టిన పేదలు..!**

**-ఉన్నచోట కాకుండా..గుట్టలు, వాగుల వద్ద పట్టాలు ఇస్తూ ఫోటోలు**

**-అధికారుల బాగోతాన్ని బట్టబయలు చేసి తహశీల్దార్ కార్యాలయం ఎదుట సీపీఎం ఆందోళన**



తహశీల్దార్ కార్యాలయం ముందు నిరసన తెలుపుతున్న దృశ్యం



వినతిపత్రం అందచేస్తున్న దృశ్యం

**చిలమత్తూరు, ఏప్రిల్ 21 ప్రభాతవార్త**

చిలమత్తూరు రెవెన్యూ అధికారుల తీరు సర్వత్ర విస్మయం కలిగిస్తోంది. ఇళ్ల పట్టాల కోసం కోర్టును ఆశ్రయించిన పేదలపై వారు కక్షసాధింపునకు దిగారు. ఇళ్ల పట్టాలు ఇస్తామని నమ్మబలికి, నిరక్షరాస్యులైన పేదలతో తెల్ల కాగితాలపై వేలిముద్రలు, సంతకాలు చేయించుకుంటున్నారు. ప్రస్తుతం నివాసం ఉంటున్న చోటే పట్టాలు ఇస్తున్నామని మభ్యపెట్టి గుట్టలు, వాగులు ఉన్న నివాసయోగ్యం కాని ప్రాంతాల సర్వే నంబర్లు వేసి, తప్పుడు పట్టాలు చేతిలో పెట్టి ఫోటోలు తీసుకున్నారు. పేదలు ఇళ్ల నిర్మించుకుని ఉంటున్న విలువైన స్థలాన్ని రియల్టర్లకు కట్టబెట్టడానికే అధికారులు ఈ కుట్ర పన్నినట్లు తెలుస్తోంది. హైకోర్టు ఆదేశాలను ధిక్కరించిన కేసు నుంచి తప్పించుకునేందుకు, "పేదలకు వేరే చోట పట్టాలు ఇచ్చాం.. వారు దానికి అంగీకరించారు" అని కోర్టును తప్పుదోవ పట్టించేందుకు గత నెల రోజులుగా అధికారులు ఈ సరికొత్త వ్యూహానికి తెరలేపారు.

**అసలు వివాదం ఎక్కడ మొదలైందంటే..?**

సొంతిళ్లు లేని నిరుపేదలు సిపిఎం ఆధ్వర్యంలో కోడూరు రెవెన్యూ పొలం సర్వే నెంబర్ 8056, 8057లో గుడిసెలు వేసుకుని చాలా కాలంగా నివాసం ఉంటున్నారు. అయితే గతంలో రెవెన్యూ అధికారులు జేసీబీల సాయంతో ఆ గుడిసెలను తొలగించి, నిప్పంటించిన ఘటనలు జరిగాయి. దీంతో న్యాయం కోసం పేదలు హైకోర్టును ఆశ్రయించారు. వారికి ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోర్టు ఆదేశించి రెండేళ్ల గడుస్తున్నా అధికారులు పట్టాలు మంజూరు చేయలేదు. అధికారుల తీరుపై పేదలు మరోసారి కోర్టు ధిక్కరణ కింద హైకోర్టును ఆశ్రయించారు. ఈ కేసు నుంచి బయటపడేందుకు అధికారులు కుట్ర పూరిత మార్గాలు ఎన్నుకున్నారు. 15 రోజుల క్రితం పేదల వద్దకు వెళ్లి సంతకాలు పెడితే పట్టాలు ఇస్తామని నమ్మించి సంతకాలు చేయించుకున్నారు. తాజాగా ఈ సోమవారం మళ్లీ గుడిసెల వద్దకు వచ్చి, "మీకు ఉన్నచోటనే పట్టాలు ఇస్తాం" అని చెప్పి కాగితాలపై సంతకాలు తీసుకున్నారు. మరో ముగ్గురికి కాగితాలు ఇచ్చి ఫోటోలు తీసుకున్నారు. అయితే ఆ కాగితాలను పరిశీలించిన కొందరు అవి గతంలో నివాసయోగ్యం కాదని అధికారులు స్వయంగా తిరస్కరించిన గుట్ట, వాగు భూములని గుర్తించి అధికారులను నిలదీశారు. ఈ విషయాన్ని సుందరయ్య కాలనీ పేదలు సిపిఎం నాయకుల దృష్టికి తీసుకెళ్లడంతో వారు అధికారుల తీరుపై మండిపడ్డారు.

**తహశీల్దార్ కార్యాలయం ఎదుట భగ్గుమన్న పేదలు :**

ఉన్నచోటనే పట్టాలు ఇస్తున్నామని నమ్మించి, తప్పుడు స్థలాల పత్రాలతో తమతో సంతకాలు చేయించుకున్న రెవెన్యూ అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ సీపీఎం ఆధ్వర్యంలో పేదలు తహశీల్దార్ కార్యాలయం ముందు ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా నాయకులు ప్రవీణ్‌కుమార్ అధికారుల తీరును తీవ్రంగా ఎండగట్టారు. కోర్టులో విచారణ జరుగుతున్న సమయంలో తప్పుడు సాక్ష్యాలను సృష్టించి న్యాయస్థానాన్ని తప్పుదోవ పట్టించడం దుర్మార్గమని. పేదలు నివాసముంటున్న సర్వే నెంబర్ 8056, 8057 కోడూరు రెవెన్యూ పొలంలోనే పట్టాలు ఇస్తున్నామని చెప్పి సంతకాలు చేయించుకుని.. తీరా వారి చేతిలో సర్వే నెంబర్ 1344, 1355కు సంబంధించిన తప్పుడు పట్టాలు ఉంచి ఫోటోలు తీసుకున్నారు. ఈ మోసాన్ని పసిగట్టి ప్రశ్నిస్తే అధికారులు ఏమీ తెలియనట్లు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించారు. 19వ తేదీ తర్వాత సెలవుపై వెళ్తున్న తహశీల్దార్ మనోజ్‌కుమార్, 18వ తేదీ రాత్రికి రాత్రే ఈ తప్పుడు పట్టాలను సృష్టించి, సోమవారం పంపిణీ చేసినట్లు డ్రామా ఆడారు. పేదలకు వేరే చోట పట్టాలు ఇచ్చామని, దానికి వారే అంగీకరించినట్లు కొత్త కథ అల్లి కోర్టును మోసగించే ప్రయత్నం చేస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మొత్తం వ్యవహారాన్ని హైకోర్టు దృష్టికి తీసుకెళ్తామని, అమాయకులైన పేదలను మభ్యపెట్టిన రెవెన్యూ అధికారులపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి వెంకటేష్, మండల కమిటీ సభ్యులు రామచంద్ర, లక్ష్మినారాయణ, ఇళ్ల స్థలాల పోరాట కమిటీ సభ్యులు నరసింహ, నారాయణప్ప, నాగరాజు, గోపాలప్ప, అశ్వర్థరెడ్డి, నాగమణి, రజియాభాను, గంపరామాంజి, యాస్మిన్, మాబ్జాన్, రాధిక పాల్గొన్నారు.

# గుత్తిలో నకిలీ నోట్ల కలకలం



నకిలీ నోట్‌ను హోటల్ నిర్వాహకుడు చూపిస్తున్న దృశ్యం

**గుత్తి, ఏప్రిల్ 21 ప్రభాతవార్త**

గుత్తి పట్టణంలో మంగళవారం నకిలీ నోట్ల వ్యవహారం కలకలం రేపింది. చిరు వ్యాపారస్తులను టార్గెట్‌గా చేసుకుని అగంతకులు నకిలీ నోట్లను చలామణి చేస్తున్నారు. అమృత్ థియేటర్ ఎదురుగా ఉన్న వలీ హోటల్‌లో టిఫిన్ చేసిన ఓ వ్యక్తి నకిలీ వంద రూపాయల నోటు ఇచ్చి చిల్లర తీసుకుని ఉడాయించాడు. నోటు నకిలీ అని తెలిసిన హోటల్ నిర్వాహకుడు వలీ విలేకరుల వద్ద వాపోయాడు. ఈ విధంగా చిరు వ్యాపారస్తుల వద్ద ఎంత మొత్తం లావాదేవీలు నకిలీ నోట్ల వ్యవహారం జరుగుతుందో పోలీసులు నిగ్గు తేల్చాలని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

# గుత్తిలో మున్సిపల్ కార్మికుల నిరసన



కార్మికులు నిరసన వ్యక్తం చేస్తున్న దృశ్యం

**గుత్తి, ఏప్రిల్ 21 ప్రభాతవార్త**

తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మున్సిపల్ కార్మికులు మంగళవారం గుత్తి మున్సిపల్ కార్యాలయం ముందు సమ్మె పాటించి తమ నిరసన వ్యక్తం చేశారు. మార్చి నెల నుండి రావాల్సిన వేతనాలను చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ జబ్బార్‌మియాకు వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో పారిశుద్ధ్యం, ప్రజా ఆరోగ్య సిబ్బంది, కార్మికులు పాల్గొన్నారు.

04ATP21_04ATP21.qxd 21-04-2026 PM 10:57 Page 1



# భూగర్భ గనుల్లో అక్రమాలపై నిగ్గు తేల్చండి

- కొండుపల్లి గనుల్లో అక్రమాలపై సీపీఐ ఫిర్యాదు - అధికారుల పరోక్ష సహకారంపై జేసీకి వివరణ



కొండుపల్లి గనుల్లో అక్రమాలను జాయింట్ కలెక్టర్‌కు వివరిస్తున్న సీపీఐ నాయకులు

**పెద్దవడుగూరు(తాడిపత్రి), ఏప్రెల్ 21, ప్రభాతవార్త**

పెద్దవడుగూరు మండలం కొండుపల్లి గ్రామంలో ఉన్న భూగర్భ గనుల్లో సాగుతున్న అక్రమాలపై నిగ్గుతేల్చమంటూ సీపీఐ నాయకులు సోమవారం జాయింట్ కలెక్టర్ విష్ణుచరణ్‌కు ఫిర్యాదు చేశారు. సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి చిరుతల మల్లికార్జున, సీపీఐ మండల కార్యదర్శి వెంకటరాముడు యాదవ్, జిల్లా సీపీఐ సీనియర్ నాయకులు సూర్యనారాయణరెడ్డి, ఆదినారాయణ తదితరులు సోమవారం కలెక్టరేట్‌లో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో కొండుపల్లి గనుల్లో దశాబ్దాల తరబడి సాగుతున్న అక్రమాలను జేసీకి వివరించారు. సరేన్వ నంబర్లు 698-ఎ, 698-సి, 698-బి2, 697, 699 తదితర సర్వే నంబర్లలో వేలాది టన్నుల డోలమైట్, స్టీటైట్ ఖనిజాలను ఎలాంటి అనుమతి లేకుండా తరలించి రూ. కోట్లాది రూపాయలు కొల్లగొట్టినా అధికారులు నెలల తరబడి చోద్యం చూశారని వారు జేసీకి వివరించారు, వివిధ పత్రికల్లో వచ్చిన కథనాలకు, సీపీఐ ఫిర్యాదులకు, పేలుడు సంఘటనలకు స్పందించిన అధికారులు అక్కడ ఉన్న ఖనిజాన్ని జప్తుచేసి సంబంధిత రెవెన్యూ అధికారిని కాపలగా ఉంచినప్పటికీ జప్తుచేసిన ఖనిజాన్ని కూడా రాత్రికి రాత్రే మాయం చేయడాన్ని ఏ కోణంలో చూడాలో మీరే పరిశీలించాలని వారు జేసీని కోరారు. నిబంధనలకు విరుద్ధంగా పేలుడు సామగ్రిని వినియోగించి కార్మికుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నప్పటికీ, రాత్రివేళల్లో అనుమతులున్న గనుల్లో కూడా తవ్వకాలు జరపకూడదనే నిబంధనలను తుంగలో తొక్కి రాత్రికి రాత్రే ఖనిజాన్ని అక్రమంగా వెలికి తీసి సొమ్ము చేసుకుంటున్న వైనంపై విచారణ జరపాలని వారు జేసీని కోరారు. నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న భూగర్భ గనులను వెంటనే సీజ్ చేయాలని వారు జేసీని కోరారు. అక్రమ గనులపై చర్యలకు అధికారులు మీనమేషాలు లెక్కిస్తే నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న గనుల వివరాలను సేకరించి ప్రజాప్రయోజన వ్యాజ్యం(పిల్) వేస్తామని సీపీఐ నాయకులు తెలిపారు.

# ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదివే విద్యార్థులు ఎందులోనూ తక్కువ కాదు

- ఇంటర్ స్టేట్ టాపర్ కు రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత - అభినందన,ఇంటర్ స్టేట్ టాపర్ అనురాధకు సన్మానం, 20వేల బహుమతి
- భవిష్యత్ లో ఏ సహాయం కావాలన్న చేస్తామన్న చైర్మన్ జవహర్.



ఇంటర్ విద్యార్థిని అనురాధను సన్మానిస్తున్న దృశ్యం

**అనంతపురం రూరల్, ఏప్రిల్ 21 ప్రభాతవార్త**

ప్రభుత్వ విద్యా సంస్థల్లో చదువుతున్న విద్యార్థులు ఎందులోనూ తక్కువ కాదని.. వారుకార్పొరేట్,విద్యాసంస్థలకు ధీటుగా రాణిస్తున్నారని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. అనంతపురం రూరల్ మండలం, కురుగుంట అంబేద్కర్ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ బైపిసిలో అత్యుత్తమ మార్కులు సాధించిన అనురాధాను ఎమ్మెల్యే సునీత ప్రత్యేకంగా అభినందించారు. శింగనమల మండలం శోదనపల్లి గ్రామానికి చెందిన రమేష్, శివలక్ష్మి దంపతుల కుమార్తె అనురాధ ఇంటర్ లో కార్పొరేట్ కళాశాలకు ధీటుగా రాణించింది. ఏకంగా 989/1000 మార్కులతో ప్రతిభ కనబరిచి రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలిచింది. ఈ సందర్భంగా పరిటాల సునీత అనంతపురంలోని తన క్యాంపు కార్యాలయంలో బాలికను ప్రత్యేకంగా సన్మానించి 20వేల రూపాయలు నగదుబహుమతిఅందజేశారు. అనంతరం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సి కమిషన్ ఛైర్మన్ జవహర్‌ని ఎమ్మెల్యే పరిటాల సునీత కలిశారు. జిల్లా పర్యటనలో భాగంగా అనంతపురం వచ్చిన జవహర్ ను ఆర్.అండ్.బి అతిథి గృహంలోమర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఇద్దరు పలు అంశాల గురించి చర్చించారు. గతంలో తాము మంత్రులుగా ఉన్న సమయాన్ని గుర్తు చేసుకున్నారు. మరోవైపు అనురాధను ఎస్సి కమిషన్ ఛైర్మన్ జవహర్ దగ్గరకు తీసుకెళ్లారు. ఆయన విద్యార్థిని ప్రతిభ చూసి ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ప్రభుత్వ కళాశాలలో చదివి ఇంత మంచి మార్కులు సాధించి.ఎంతో మందికి స్ఫూర్తిగా నిలిచారన్నారు. ఛైర్మన్ జవహర్ బాలికను ప్రత్యేకంగా అభినందించి స్వీట్ తినిపించారు. భవిష్యత్తులో విద్యాపరంగా ఏ సహాయం అవసరమైనా అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

# కార్మికుల దీర్ఘకాలిక సమస్యలు పరిష్కరించేలా చర్యలు తీసుకోండి

- ఎస్సీ కమిషనర్ జోహర్‌బాబుకు ఎస్సీమున్సిపల్ వర్కర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వినతి



ఎస్సీ కమిషనర్ జోహర్‌బాబుకు వినతిచేస్తున్న ఎస్సీ వర్కర్స్ వెల్ఫేర్ ఆసోసియేషన్ నాయకులు

**అనంతపురం ఏప్రిల్21 ప్రభాతవార్త**

నగర, పురపాలక సంస్థల్లో ఎస్సీ పారిశుద్ధ్య కార్మికులు ఎదుర్కొంటున్న దీర్ఘకాలిక సమస్యలపై చర్యలు తీసుకోవాలని ఎస్సీ కమిషనర్ జోహర్‌బాబుకు మంగళవారం ఎస్సీ మున్సిపల్ వర్కర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు అజయ్‌బాబు ఆధ్వర్యంలో కలెక్టరేట్‌లో పలు సమస్యలపై వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పురపాలక సంస్థల్లో రెగ్యులర్ నియామకాలు లేవని, ప్రస్తుతం కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ విధానంలో చేస్తున్న కార్మికులు రెగ్యులరైజ్ చేయాలని, ఎస్సీ వర్గానికి చెందిన బ్యాక్‌లాగ్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసి ఖాళీలు భర్తీ చేయాలని, పారిశుధ్య కార్మికులకు కనీస వసతులు కల్పించడంతో పాటు ఇళ్ల పట్టాలు మంజూరు చేయాలని, తాగునీరు, మరుగుదొడ్లు వంటి కనీస సౌకర్యాలను విధుల్లోని కార్మికులు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గౌరవాధ్యక్షులు డాక్టర్ ఎస్.కె.తిరుపాల్, ఉపాధ్యక్షులు కె.ఆర్.సురేష్ బాబు, ట్రెజరర్ మన్నల ఓబులేసు, ఎస్.వెంకట నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రాలలో చిన్న తప్పు జరిగినా ప్రభుత్వానికే చెడ్డ పేరు వస్తుంది

- నూతన అంగన్వాడీ కార్యకర్తలకు, ఆయాలకు నియామక పత్రాలు అందజేసినా ఎమ్మెల్యే



అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలకు నియామక పత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే పరిటాల సునీత

**చెన్నేకొత్తపల్లి, ఏప్రిల్ 21 ప్రభాతవార్త**

అంగన్వాడీ కేంద్రాల్లో చిన్న తప్పు జరిగినా.. ప్రభుత్వానికే చెడ్డ పేరు వస్తుందని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. కార్యకర్తలు, ఆయాలు మరింత బాధ్యతగా పని చేయాల్సిన అవసరం ఉందన్నారు. చెన్నేకొత్తపల్లి క్లస్టర్ పరిధిలో నూతనంగా ఎంపిక చేయబడిన అంగన్వాడి కార్యకర్తలకు, ఆయాలకు, ఎమ్మెల్యే పరిటాల సునీత నియామక పత్రాలు అందజేశారు. సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ..పిల్లలకు అంగన్వాడి కేంద్రం మరో ఇళ్లు లాంటిదని అన్నారు. ఇక్కడ సమయానికి అన్నం పెడుతూ, లాలిస్తూ, మొట్టమొదట సారి అఆ లు దిద్దించే తల్లి లాంటి వారు ఉంటారన్నారు. అందుకే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్వాడీ వ్యవస్థను మరింత బలోపేతం చేస్తున్నాయన్నారు. అయితే కొందరు సిబ్బంది చేసే తప్పిదం వలన మొత్తం వ్యవస్థకే చెడ్డ పేరు వస్తోందన్నారు. పిల్లలకు, గర్భిణీలకు, బాలింతలకు ప్రభుత్వం ఇచ్చే పౌష్టికాహారం ఇతర వాటిని క్రమం తప్పకుండా అందించాలన్నారు. అంగన్వాడీ కేంద్రాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఎక్కడైనా తప్పిదాలు కనిపిస్తే చర్యలు తీసుకోవడంలో ఈ ప్రభుత్వం వెనుకడుగు ఉండదని ఎమ్మెల్యే సునీత స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజలకు జాప్యం లేకుండా సేవలు అందించాలి జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్

**ఓబుళదేవరచెరువు, ఏప్రిల్ 21, ప్రభాతవార్త**



రికార్డులను పరిశీలిస్తున్న కలెక్టర్

ప్రజలకు జాప్యం లేకుండా ప్రభుత్వ సేవలు అందించాలి జిల్లా కలెక్టర్ ఏ శ్యాంప్రసాద్ అధికారులను ఆదేశించారు. మండల తహశీల్దార్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కార్యాలయంలోని పలు విభాగాలను పరిశీలించి, రికార్డులను తనిఖీ చేశారు. కార్యాలయ సిబ్బంది బయోమెట్రిక్ హాజరును మరియు మూవ్‌మెంట్ రిజిస్టర్లను కలెక్టర్ నిశితంగా పరిశీలించారు. విధుల్లో నిర్లక్ష్యం వహించరాదని సిబ్బందిని ఆదేశించారు. మీసేవా మరియు ఇతర మార్గాల ద్వారా వచ్చిన అర్జీలను గడువులోపు పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ముఖ్యంగా భూ సంబంధిత సమస్యలు, మ్యుటేషన్ల పెండింగ్‌పై ఆరా తీశారు. కార్యాలయంలో రికార్డులను క్రమపద్ధతిలో నిర్వహించాలని, ప్రజలకు జాప్యం లేకుండా సేవలు అందించాలని తహశీల్దార్‌ను ఆదేశించారు. ప్రభుత్వ పథకాలు అర్హులకు అందుతున్నాయో లేదో క్షేత్రస్థాయిలో పరిశీలించాలని అధికారులను ఆదేశించారు.ప్రజల ఫిర్యాదుల పరిష్కార వేదిక మరియు రెవెన్యూ క్లినిక్ ద్వారా అందుతున్న సేవలపై కలెక్టర్ విచారించారు. పెండింగ్‌లో ఉన్న మ్యుటేషన్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. చుక్కల భూముల దరఖాస్తుల స్థితిగతులను సమీక్షించిన కలెక్టర్, భూ సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహించకూడదని హెచ్చరించారు. విలేజ్ రెవెన్యూ అధికారులతో ప్రత్యేకంగా సమావేశమై గ్రామ స్థాయి సమస్యల పరిష్కారానికి దిశానిర్దేశం చేశారు. జాతీయ రహదారికి సమీపంలోని గ్రామాల్లో పారిశ్రామిక లేదా ఇతర ప్రభుత్వ అవసరాల కోసం 50 నుండి 100 ఎకరాల ప్రభుత్వ భూమిని గుర్తించాలని రెవెన్యూ సిబ్బందికి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.ఈ తనిఖీలో తహశీల్దార్ శ్రీనివాస్ రెడ్డి, ఎంపీడిఓ శివరాం ప్రసాద్ రెడ్డి, ఆర్ ఐ శ్రీనివాస్ రెడ్డి, కార్యాలయ సిబ్బంది మరియు ఇతర రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

# ముందస్తు అడ్మిషన్ల ఫ్లెక్సీల తొలగింపులో జాప్యం తగదు

-డిఈఓ ఆదేశాలను ధిక్కరిస్తున్న మున్సిపల్ యంత్రాంగం
-ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో కమిషనర్‌కు వినతి



ముందస్తు అడ్మిషన్ల ఫ్లెక్సీలను తొలగించాలని కమిషనర్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఏఐఎస్ఎఫ్ నాయకులు

**అనంతపురం ఏప్రిల్21 ప్రభాతవార్త**

నగరంలో ప్రవేటు కళాశాలలు ముందస్తు అడ్మిషన్లు పేరుతో ఫ్లెక్సీలు తొలగించాలని డిఈఓ ఆదేశాలు వున్నప్పటికీ నగరపాలక సంస్థ అధికారయంత్రాంగం జాప్యం చేయడం తగదని ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుల్లాయస్మామి ఆధ్వర్యంలో కమిషనర్ ఎం.జస్వంతరావుకు మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళాశాలలు ప్రారంభించేటపుడు ప్రకటనలు ఏర్పాటు చేసుకోవడం అనవాయితీ, అయితే గతంలో ఎపుడూ లేనివిధంగా ఫ్లెక్సీలను ఏర్పాటు చేయడం ఏమిటని, ఈవిషయంపై డిఈఓ స్పష్టమైన ఆదేశాలున్నా మున్సిపల్ యంత్రాంగం తొలగించకుండా నిర్లక్ష్యం చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా చర్యలు తీసుకోవాలని లేకుంటే ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అంతకమునుపు కార్యాలయంలోని కమిషనర్ ఛాంబర్ ముందు బైఠాయించి మున్సిపల్ యంత్రాంగం నిర్లక్ష్య వైఖరి నశించాలంటూ నినాదాలు చేశారు. ఈ కార్యాక్రమంలో నగర అధ్యఓఉలు మంజునాథ్, జిల్లా సహాయ కార్యదర్శి చందు, నాయకులు బాబ్జాన్, అఫాన్, సుసురత్, తేజ, సాయి, పవన్, ప్రదీప్ పాల్గొన్నారు.

# రేపే ఏపి ఈ సెట్ పరీక్ష

- ఒక్క నిమిషం ఆలస్యమైనా అనుమతించం
- జెఎన్‌టియుఏ విసి సుదర్శన్‌రావు



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న జెఎన్‌టియుఏ విసి సుదర్శన్‌రావు

**అనంతపురం సిటీ, ఏప్రిల్ 21 ప్రభాతవార్త**

ఏపి ఈ సెట్ 2026 పరీక్ష గురువారం జరగనుందని ఏపి ఈ సెట్ చైర్మన్, జెఎన్‌టియుఏ విసి సుదర్శన్‌రావు పేర్కొన్నారు. జెఎన్‌టియుఏ సమావేశ మందిరంలో మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. ఏపి ఈ సెట్ పరీక్షలకు 95 కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇందులో ఒకటి హైదరాబాద్‌లో, 94 రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించడం జరుగుతోందన్నారు. ఏపి ఈ సెట్ పరీక్షలు రాసేందుకు 33,751 మంది దరఖాస్తు చేసుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఇందులో అత్యధికంగా కంప్యూటర్ సైన్స్, ఇంజినీరింగ్ విభాగానికి 11,924 మంది, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ విభాగానికి 9305 మంది దరఖాస్తు చేసుకోగా బయోటెక్నాలజీకి ఒక్క దరఖాస్తు కూడా రాలేదన్నారు. పరీక్షలు 23వ తేది ఉదయం, మధ్యాహ్నం రెండు విడతల్లో జరుగుతాయన్నారు. ఉదయం 9:00 గంటలకు, మధ్యాహ్నం 2:00 గంటలకు పరీక్షలు ప్రారంభం అవుతాయని, అయితే వీలైనంత ముందుగానే పరీక్ష కేంద్రాలకు విద్యార్థులు చేరుకోవాలని ఒక్క నిమిషం ఆలస్యమైనా అనుమతించే ప్రసక్తి ఉండదని స్పష్టం చేశారు. నిబంధనలు పాటించాలని ఆయన సూచించారు. సమావేశంలో జెఎన్‌టియుఏ రిజిస్ట్రార్ కృష్ణయ్య, సెట్ కన్వీనర్ దుర్గా ప్రసాద్, కో కన్వీనర్ భానుమూర్తి, పిఆర్ఓ ఓం ప్రకాష్ పాల్గొన్నారు.

# దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణ గుర్తింపు కార్డులు పంపిణీ



గుర్తింపు కార్డులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ

**శింగనమల ఏప్రిల్ 21 ప్రభాతవార్త**

జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంవద్ద మంగళవారం దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణ గుర్తింపు కార్డులను శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమం ను వడియంపేట గ్రామ దివ్యాంగులు తో కలిసి మాజీ సర్పంచ్ నాగార్జున నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు 21 రకాల దివ్యాంగతల కు చెందిన లబ్ధిదారులకు కూడా దివ్యాంగశక్తి పథకం కింద ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించారని పేర్కొన్నారు. దివ్యాంగులు ఉపాధి కొరకు, ఇతర అవసరాలకు దూర ప్రాంతాలకు వెళ్లి వచ్చేందుకు ఆర్థికంగా ఇబ్బంది లేకుండా ప్రభుత్వమే భారం భరిస్తూ దివ్యాంగ శక్తి పథకం అమలు చేయడమైనది. దివ్యాంగులందరూ సకలాంగులకు సమానంగా ఉండాలని, ప్రభుత్వం అనేక రకాల సంక్షేమ, అభివృద్ధి పథకాలు అమలు చేస్తోందని పేర్కొన్నారు. అనంతరం వేసవి ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున దివ్యాంగులందరికీ ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ మజ్జిగ అందజేశారు. ఆర్.టి.సి. బస్సు లో దివ్యాంగులుకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి , ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కి, ఐ.టి., విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ కు దివ్యాంగుల తరుపున కృతజ్ఞతలు తెలిపారు.

# రథోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే కందికుంట



రథాన్ని లాగుతున్న ఎమ్మెల్యే, భక్తులు

**తనకల్లు, ఏప్రిల్ 21 ప్రభాతవార్త**



రథానికి హారతి ఇస్తున్న ఎమ్మెల్యే

తనకల్లు మండలం తవళంలో మంగళవారం నిర్వహించిన ఆంజనేయస్వామి రథోత్సవ కార్యక్రమానికి కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముందుగా రథానికి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ హారతి ఇచ్చి పూజలు నిర్వహించారు. అనంతరం రథాన్ని ఎమ్మెల్యేతో పాటు భక్తులు, గ్రామస్తులు భక్తిశ్రద్ధలతో లాగారు. ఈ సందర్భంగా రథోత్సవంలో చెక్క భజనలు, కోలాటాలు అందరిని ఆకట్టుకున్నాయి. రథోత్సవంలో భాగంగా రాతిదూలం లాగుడు పోటీలు నిర్వహించారు. హాజరైన భక్తులకు తీర్థప్రసాదాలతో పాటు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామప్రజలు, మండల నాయకులు, పెద్దఎత్తున భక్తులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ప్రతిభ చూపడం గర్వకారణం



మొదటి బహుమతి సాధించిన విద్యార్థులను అభినందిస్తున్న దృశ్యం

**అనంతపురం కల్చరల్, ఏప్రిల్ 21 ప్రభాతవార్త**

శ్రీకృష్ణదేవరాయ యూనివర్సిటీ ఇంజినీరింగ్ కళాశాల కంప్యూటర్ సైన్స్ విద్యార్థులు మిట్స్ డీమ్డ్ యూనివర్సిటీలో నిర్వహించిన నేషనల్ లెవెల్ టెక్నికల్ సింపోజియంలో మొదటి బహుమతి సాధించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఎస్కేయూ ఉపకులపతి ప్రొఫెసర్ జ్యోతి కుమార్, రిజిస్టార్ డాక్టర్ రమేష్ బాబు, ప్రిన్సిపల్ డాక్టర్ రామచంద్ర అభినందించారు.

# ఎండ తీవ్రత నేపథ్యంలో కార్మికుల పనివేళలు మార్పు చేయండి

-ఎస్సీ మున్సిపల్ వర్కర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు అజయ్‌బాబు



కలెక్టర్ వినతిపత్రం అందజేస్తున్న ఎస్సీ వర్కర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు

**అనంతపురం ఏప్రిల్21 ప్రభాతవార్త**

ఎండ తీవ్రత ఎక్కువగా వున్నందున కార్మికుల ఆరోగ్య దృష్ట్యా పనివేళలు మార్పు చేయాలని ఎస్సీ మున్సిపల్ వర్కర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు అజయ్‌బాబు నేతృత్వంతో నాయకులు మంగళవారం జిల్లా కలెక్టర్, నగరపాలక సంస్థ స్పెషలాఫీసర్ ఓ.ఆనంద్‌కు వినతిపత్రాన్ని కలెక్టర్ కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికులు అనారోగ్య సమస్యలకు గురికాకుండా వుండేందుకు ఉదయం వేళల్లోనే రెండు పనులు పూర్తి చేయించేలా చర్యలు తీసుకోవడం వేసవిలో ఆనవాయితీగా వుందన్నారు. దీనిపై కమిషనర్‌తో చర్చించి తక్షణం అమల్లోకి వచ్చేలా చర్యలు తీసుకుంటామని హామి ఇచ్చారన్నారు. అరగంట సేపు కార్మికుల సంక్షేమంపై ఆత్మీయంగా మాట్లాడడం అభినందనీయమని, కార్మికులు నగర పరిశుభ్రత కోసం బాధ్యతగా పనిచేయాలని కలెక్టర్ సూచించారన్నారు. కార్మికులు ఎదుర్కొంటున్న న్యాయమైన సమస్యలపై సానుకూలంగా స్పందించి తక్షణ పరిష్కార చర్యలు తీసుకుంటామని హామి ఇచ్చినట్లు వారు తెలిపారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో సంఘం గౌరవాధ్యక్షులు డాక్టర్ ఎస్.కె.తిరుపాల్, ఉపాధ్యక్షులు కె.ఆర్.సురేష్ బాబు,ట్రెజరర్ ఎం.ఓబులేసు, సహాయ కార్యదర్శి వెంకట నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

# చెరువుల పునరుద్ధరణ పనులు వేగవంతం చేయండి జిల్లా కలెక్టర్ ఏ.శ్యామ్ ప్రసాద్



వీడియో కాన్ఫరెన్స్ లో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్

**శ్రీ సత్యసాయి జిల్లా, ఏప్రిల్ 21, ప్రభాతవార్త ప్రతినిధి**

జలధార జలహారత్తి పథకం కింద చెరువుల పునరుద్ధరణ పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ నందు నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని చెరువుల్లో పేరుకుపోయిన పూడికను తొలగించి, నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచాలనీ, చెరువులకు నీటిని అందించే స్ట్రీమ్స్, సప్లై ఛానల్స్‌లో పేరుకుపోయిన గుర్రపుడెక్క, ఇతర పిచ్చి మొక్కలను (జంగిల్ కటింగ్) తొలగించి నీటి ప్రవాహానికి ఆటంకం లేకుండా చూడాలన్నారు. తూములు అలుగుల వద్ద ఉన్న లీకేజీలను గుర్తించి వెంటనే మరమ్మతులు చేపట్టాలన్నారు. ఈ పనులను ప్రధానంగా ఉపాధి హామీ పథకంనిధులతో చేపట్టాలని, అవసరమైన చోట మెటీరియల్ కాంపోనెంట్ నిధులను వినియోగించాలని సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గురుమూర్తి, ఇరిగేషన్, డ్వామా అధికారులు, ఎంపీడీవో లు, ఏపిడి లు, ఏ పి ఓలు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు కఠిన చర్యలు చేపట్టండి

- ప్రమాద స్థలాలను పరిశీలించిన అడిషనల్ ఎస్పీ - వై జంక్షన్ లో విలేజ్ బోర్డులు పెద్ద సైజులో ఏర్పాటు చేయండి



బైపాస్ సర్కిల్లో వై జంక్షన్ ను పరిశీలిస్తున్న అడిషనల్ ఎస్పీ

**బత్తలపల్లి, ఏప్రిల్ 22 ప్రభాతవార్త**

అనంతపురం కదిరి జాతీయ రహదారిపై వరసుగా జరుగుతున్న రోడ్డు ప్రమాదాల నివారణ కు కఠిన చర్యలు తీసుకోవాలని సత్యసాయి జిల్లా అడిషనల్ ఎస్పీ అంకిత సురానా పోలీస్ సిబ్బందికి సూచించారు. మంగళవారం సాయంకాలం బత్తలపల్లి పోలీస్ స్టేషన్ కి విచ్చేసిన అడిషనల్ ఎస్పీ అంకిత సురాన పోలీస్ స్టేషన్లో రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.ప్రతి పోలీస్ సిబ్బందికి ఏదో ఒక పనిని అప్పజెప్పాలని ఖాళీగా పోలీస్ స్టేషన్లో ఉండకుండా తమ విధులను కచ్చితంగా నిర్వర్తించేలా పనులు అప్పజెప్పాలని సిఐ ప్రభాకర్ గౌడ్,ఎస్సై సోమశేఖర్లకు సూచించారు. అనంతరం ఇటీవల వరుసగా బత్తలపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో జరుగుతున్న రోడ్డు ప్రమాదాలపై సమీక్షించారు. బత్తలపల్లి మీదుగా నూతనంగా నిర్మించిన బైపాస్ వై జంక్షన్ల పరిధిలో జరుగుతున్న ప్రమాదాల స్థలాలను పోలీస్ సిబ్బందితో కలిసి పరిశీలించారు. ముఖ్యంగా వై జంక్షన్లో బత్తలపల్లి, కదిరికి వెళ్లే రహదారిని చూపుతూ పెద్ద సైజులో విలేజ్ బోర్డులను ఏర్పాటు చేయించేలా నేషనల్ హైవే అధికారులతో చర్చించి బోర్డులు ఏర్పాటు చేయించాలని సూచించారు. ముఖ్యంగా అనంతపురం నుండి కదిరి,బత్తలపల్లి మీదుగా వెళ్లే వాహనాదారులు వై జంక్షన్ లోకి రాగానే తికమక పడకుండా ఆలోచించకుండా నేరుగా ఎటు వెళ్లాలో అటు వెళ్లే విధంగా పెద్ద సైజులో వెంటనే బోర్డులు ఏర్పాటు చేయించాలని అడిషనల్ ఎస్పీ పోలీస్ సిబ్బందికి సూచించారు. ప్రమాదాల కట్టడికి తీసుకోవాల్సిన అన్ని చర్యలు డ్రంక్ అండ్ డ్రైవ్,వాహన రికార్డులు తనిఖీ, హెల్మెట్ వాడకం, సీట్ బెల్ట్ వాడకం, తదితర వాటిపై అవగాహన కల్పిస్తూ కచ్చితంగా అమలు చేయాలని ఆమె సూచించారు. అడిషనల్ ఎస్పీ వెంట రూరల్ సిఐ ప్రభాకర్ గౌడ్, బత్తలపల్లి ఎస్సై సోమశేఖర్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.